పిల్లలతో కరపత్రాలు పంపిణీ చేయిస్తే కఠిన చర్యలు

సబ్ కలెక్టర్ ఉమాహారతి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : భారత ఎన్నికల సంఘం నియమ, నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రచారంలో 18 సంవత్సరాలులోపు వున్నా పిల్లలచే ప్రచారం చేయిస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆయా పార్టీ అభ్యర్థులు చిన్న పిల్లలను రాజకీయ ప్రయోజనాలకోసము ర్యాలిలో గాని,సభలు,పోస్టర్స్ అంటిచడం ,కరపత్రాలు పంపిణి చేయడం లాంటివి చేస్తే ఎన్నికల నియామావళి ప్రకారం చర్యలు తప్పవని ఆమె అన్నారు.పార్టీల గుర్తులను ప్రదర్శించడం ,పార్టీ జండాలు పట్టుకొని నినాదాలు చేయడం చట్ట విరుద్ధం అన్నారు.ఎలాంటి నిబంధనలను ఉల్లంగిస్తే తీవ్రమైన క్రమశిక్షణ చర్యలు వుంటాయాన్నరు. అందుకోసం ప్రత్యేకంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎఫ్ఎస్టీ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు.

మంత్రిని సన్మానించిన సర్పంచ్

కల్హేర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాను సర్పంచ్ కోడి గంగారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ మంత్రి దృష్టికి తీసుకుపోయారు. సర్పంచ్ వెంట యువ నాయకులు రాజేశ్వర్ గౌడ్, పుల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


మంత్రి రాజనర్సింహాను సన్మానిస్తున్న కోడి గంగారం

పేదల పార్టీ బిజెపి

కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి

దుబ్బాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ప్రజల కోసమే పనిచేస్తుందని, పేదాల పార్టీ అని కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలో మున్సిపల్ ఎన్నికల శంఖారావం కార్యక్రమాన్ని మెదక్ ఎంపి రఘునందన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. దుబ్బాక మున్సిపాల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి అభివృద్ధికి పునాది వేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో మూడు పార్టీలు పోటీ చేస్తున్నాయని, ఇంతకు మందు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ పనితీరు చూశారని.. ఇప్పుడు బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చూస్తారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలవుతున్నా ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవెర్చలేదని చెప్పారు. బీసీలకు లక్ష కోట్ల సంక్షేమ నిధి ఎందుకు కేటాయించలేదని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. నరేంద్ర మోడి ప్రభుత్వం కరోనా కష్టకాలం నుండి నేటి వరకు రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా 5 కీలోల రేషన్ బియ్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. 4 నెలలకు ఒక్క సారి రైతుల ఖాతాలో నగదును బీజేపీ ప్రభుత్వం జమచేస్తుందని తెలిపారు. ప్రతి పేదవారికి గ్యాస్ కనేక్షన్ ఇందించడం జరుగుంతుందన్నారు. గ్రామిణా, పట్టణాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, నాయకులు అంబాటి బాలేష్‌గౌడ్, ఎస్ఎన్ చారి, విబీషన్ రెడ్డి, పల్లె వంశీగౌడ్, ప్రవీణ్ చారి. నాయకులు పాల్గొన్నారు.

సూరారంలో మద్యపాన నిషేధం

సూరారంలో గ్రామ సభలో మద్యపాన నిషేధ తిర్మాణం చేస్తున్న దృశ్యం

మెదక్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం సూరారంలో సర్పంచి చిలుకా నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో మద్యపానాన్ని నిషేధిస్తూ తీర్మానం చేశారు. సర్పంచి చిలుకా నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో బెల్టుషాపులతో యువత చెడిపోతున్నారని, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు విజ్ఞప్తి మేరకు మద్యపానం నిషేధిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ యుత్ సభ్యులు వినతి పత్రం అందించారు. కార్యక్రమం లో పంచాయతీ పాలకవర్గం, మహిళా సంఘాలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

'వార్త'కు స్పందన

సోలార్ కంపెనీలకు లోకాయుక్త నోటీసు

9వ తేదీన జరగనున్న విచారణ


అధికారులు సోలార్ కంపెనీలకు నోటీసులు అందజేస్తున్న దృశ్యం

టేక్మాల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: సోలార్ కంపెనీలు గ్రామ పంచాయతీలకు పన్ను ఎగవేతపై అల్లాదుర్గం అసెంబ్లీ నియోజక వర్గ సాధన కమిటీ అధ్యక్షుడు కంచరి బ్రహ్మం లోకయుక్తాను ఆశ్రయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు ఆ అంశంపై లోకాయుక్తా నోటీసులను జారి చేసిందని ఆయన తెలిపారు. ఈనెల 9వ తేదీన కోర్టులో విచారణ జరగనుందని ఆయన వెల్లడించారు. టేక్మాల్ మండల సోలార్ కంపనీలు గత ఎనిమిదేళ్లుగా గ్రామపంచాయతీలకు పన్ను కట్టకుండా ఎగవేస్తున్న విషయాన్ని 'వార్త' కథనంతో 'ఎనిమిదేళ్లుగా సోలార్ ప్లాంట్ పన్ను ఎగవేత' అనే శీర్షికతో ప్రచురించిన విషయం తెల్సిందే. వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించిన గుట్టును రట్టుచేయడంతో సోలార్ కంపెనీలు కోటీ 16 లక్షల పన్నులు కట్టాలని అధికారులు లెక్కలు తెల్చారు. ఈ విషయంలో పలుమార్లు సోలార్ కంపెనీలకు నోటీసులను అందజేసినప్పటికిను పన్నులన్ని అప్పుడే చేల్లించినం అంటూ నిర్లక్ష్యపు సమాధానలతో సోలార్ కంపనీలు స్పందించక పోవడంతో అధికారులు పలుమార్లు నోటీసులు అందజేసి జిల్లా అధికారుల అదేశాల మేరకు సోలార్ కంపనీలకు పన్ను డిమాండ్ నోటీసులను అందజేసింది. అయిన స్పందించక పోవడంతో లోకాయుక్తకు చేరింది. విచారణలో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

లేబర్ కోడ్‌లు రద్దయ్యేవరకు ఉద్యమాలు ఆగవు

-సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

జహీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేబర్‌కోడ్‌లను రద్దేచేసేవరకు దేశ వ్యాప్తంగా ఉద్యమాలు ఆగవని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ కార్మికులను దగా చేసేందుకు లేబర్‌కోడ్‌లను అమలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్న సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతంచేయాలని చుక్క రాములు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అద్యక్షులు బీరం మల్లేష్, క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్, వివిధ యూనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చుక్క రాములు

ఇంటర్, టెన్త్ పరీక్షా ఫలితాలు మెరుగుపడాలి

గురుకులాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలు, కళాశాలలపై సమీక్ష నిర్వహిస్తూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురుకులాల అధికారులు, ప్రిన్సిపల్‌లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో జూమ్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్, గురుకులాల సెక్రటరీ సైదులు, గురుకులాల ప్రిన్సిపల్‌లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరీక్షలకు విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయడం, ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రత్యేక కార్యాచరణ అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగాలని ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గత ఏడాది తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలలు ఈసారి తప్పనిసరిగా మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల పరీక్షలు, ఫలితాల విషయంలో నిరక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విద్యా సంవత్సరంలో 294 బీసీ గురుకుల పాఠశాలల నుంచి పదవ తరగతి పరీక్షలకు 19,255 మంది విద్యార్థులు హాజరవుతుండగా 261 గురుకుల జూనియర్ కళాశాలల నుంచి 26,812 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్షల భయాన్ని తగ్గించేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని, బోర్డు పరీక్షల వరకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, హాస్టళ్లలో ఆరోగ్య పరిస్థితులను స్టాఫ్ నర్సులు ప్రతిరోజూ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలతో పోలిస్తే బీసీ గురుకులాలు విద్యా ప్రమాణాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.


జూమ్ మీటింగ్ నిర్వహిస్తున్న మంత్రి

పోరాటాల గడ్డా చైతన్యాలకు అడ్డా 'చేర్యాల'

మంత్రి సీతక్క, ఎంపి చామల

చేర్యాల, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త : చేర్యాల అంటేనే పోరాటాల గడ్డా చైతన్యాలకు అడ్డాని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాలలో మంత్రి సీతక్క, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి రోడ్‌షోలో పాల్గొని మాట్లాడుతూ పేదలకు సంక్షేమ ఫలాలు అందాలనేదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని, గత పాలకులు రాష్ట్రాన్ని దోచుకున్నారే తప్పా అభివృద్ధి చేసిన దాఖలాలే లేవన్నారు. నేడు మహిళలకు వడ్డీలేని రుణాలు అందించి కోటిశ్వరులను చేయాలని చూస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కొన్ని రోజుల క్రితం పట్టణాభివృద్ధికి రూ.18కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం విదితమేనని గుర్తు చేశారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చనన్నారు.


మాట్లాడుతున్న మంత్రి సీతక్క

11న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల ప్రాంతాల్లో ఓటర్ల ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఈనెల 11న సెలవును ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 11న జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభత్వ, ప్రైవేటు సంస్థలకు పబ్లిక్ హాలిడేను అమలుచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న అన్ని భవనాలు, సంస్థలకు 10న సెలవును ప్రకటించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపుకు వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,భవనాలకు ఓట్ల లెక్కింపుకు ముందు రోజు ఈనెల 12న, ఓట్ల లెక్కింపు రోజు 13న రెండురోజులు లోకల్ హాలిడే వర్తింపజేసినట్లు వివరించారు.

జిల్లాలో ఎన్నికలు జరగనున్న 4 మున్సిపాలిటీలలో ఓటుహక్కును కలిగి ఉండి జిల్లాలోని ఇతర ప్రాంతాలలో గల ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, సంస్థలలో విధులు నిర్వహిస్తున్న వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవు వర్తిస్తుందన్నారు.

నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంట్స్ యాక్ట్ 1981 ప్రకారం ఎన్నికలు జరగనున్న 4 మున్సిపాలిటీల పరిధిలోగల బ్యాంకులకు సైతం సెలవు వరిస్తుందన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈవీఎం గోదాను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: కలెక్టరేట్‌లోగల ఈవీఎం గోదాంను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి శుక్రవారం పరిశీలించారు. నెల వారీ పరిశీలనలో భాగంగా గోదానంను పరిశీలించారు. లాగ్‌బుక్ చెక్‌చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టూ సీసీ కెమెరాల పనితీరు పోలీసు అధికారుల 24 గంటల గట్టి బందోబస్తు ఏర్పాటు రెవెన్యూ అధికారులు తరుచూ గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు.

రేవంత్‌రెడ్డి పాలనలో అన్నీ బంద్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : రేవంత్‌రెడ్డి పాలనలో అన్నీ బంద్ అయ్యాయని, ప్రశ్నిస్తే బూతులే సమాధానం వస్తుందంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో శుక్రవారం హరీష్‌రావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు కాంగ్రెస్ పాలనలో పడుతున్న ఇబ్బందులను హరీష్‌రావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ..రాష్ట్రంలో పదేళ్ల కేసీఆర్ పాలన చూశారు, రెండేళ్ల కాంగ్రెస్ పాలన చూస్తున్నారని తెలిపారు. ఈ మధ్య కొంత మంది పంచాయతీ సెక్రటరీలు, ఉద్యోగులు వచ్చి బాధలు చెప్పుకున్నారనీ అన్నారు.వాళ్లతో నేను ఒక్కటే మాట అన్నా.. మీకు ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, పర్మినెంట్ చేసింది కేసీఆర్, జీతాలు పెంచింది కేసీఆర్ కానీ ఆయన్ను ఓడగొట్టి కాంగ్రెస్‌ను గెలిపించింది మీరే కదా అన్నాను. రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని ఇప్పుడు వాళ్లు బాధపడుతున్నారనీ తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారనీ చెప్పారు. రూ.200ఉన్న పెన్షన్ రూ.2000 చేసింది కేసీఆర్, రేవంత్‌రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడని విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో అవ్వ, తాతకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.52,000 బాకీ పడింది. అత్తా, కోడలు ఇద్దరికీ రూ.2500 ఇస్తానని చెప్పి ఇద్దరికీ మొండిచేయి చూపించారని చెప్పారు. ఉన్న కేసీఆర్ కిట్ బంద్‌పెట్టాడు, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని ఆశపెట్టి కేసీఆర్ ఇచ్చే లక్ష రూపాయల చెక్కును నెలల తరబడి ఆపుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ రాకముందు ఇస్నాపూర్‌లో పవర్ హాలిడేస్ ఉండేవనీ, కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్ ఇవ్వడంతో ఇక్కడ పరిశ్రమల్లో ఓటీలు దొరికి నాలుగు రూపాయలు సంపాదించుకున్నారనీ గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ కరెంట్ కోతలు మొదలయ్యాయి. ఫ్రీబస్సు అని చెప్పి ఆటోవాళ్ల పొట్ట కొట్టారు, మగోళ్లకు డబల్ టికెట్‌రేట్లు పెట్టి బాదుతున్నారనీ అన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన మహనీయుడు. అలాంటి పెద్ద మనిషిని పట్టుకుని రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడనీ అన్నారు. అసెంబ్లీలో పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే, నీ లాగుల తొండలు తీస్తా అంటాడు. మహిళలకు 2500 అడిగితే పేగులు తీసి మెడలో వేసుకుంటా అంటాడు. తులం బంగారం ఏది అని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడు. ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడే భాష అని విమర్శించారు. బతుకమ్మ చీరలు బంద్, క్రిస్టియన్, ముస్లింలకు ఇచ్చే కానుకలు బంద్, రైతుబంధు బంద్, దళిత బంధు బంద్, గొర్రెల పంపిణీ బంద్ ఇలా కేసీఆర్ ఇచ్చినవన్నీ బంద్ పెట్టిన బంద్ల బాబు రేవంత్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి, మీకు అందుబాటులో ఉండే వాళ్లకు, మీ భవిష్యత్తును బాగా చూసుకునే వాళ్లకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మనకు అన్నం పెట్టిన కేసీఆర్‌ని గుర్తు చేసుకోవాలి, ఇస్నాపూర్ అభివృద్ధి కొనసాగాలన్నా, పేదల సంక్షేమ పథకాలు మళ్లీ రావాలన్నా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మనల్ని మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి అని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు నియోజక వర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, గడీల శ్రీకాంత్‌గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, గూడెం విక్రమ్‌రెడ్డి, సీనియర్ నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు


మహిళలతో సెల్ఫీ దిగుతున్న తన్నీరు హరీష్‌రావు

పట్టణంలో ప్రచారం చేస్తున్న మంత్రి అజారుద్దీన్, ఎంపి సురేష్‌శెట్కార్

పట్టణంలో మంత్రి, ఎంపి ఎన్నికల ప్రచారం

జహీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని జహీరాబాద్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, సెట్విన్ చైర్మన్ నందారం గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, నాయకులు ఉజ్వల్‌రెడ్డి, చైర్మన్ ఫహీన్ ఖురేషి, టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలజగ్గారెడ్డి, టిజి ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్‌తో కలిసి పట్టణంలోని 17, 18వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ పట్టణ అభివృద్ధికి మున్సిపల్‌పై కాంగ్రెస్ జండా రెపరెపలాడాల్సి అవసరం ఉందని, అందుకు కాంగెస్ అభ్యర్థులను మున్సిపల్ తలుపులు తట్టేలా ఓట్లతో ఆశీర్వదించాలని ప్రజలకు మంత్రి,ఎంపి, నాయకులు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు

బైక్‌ల చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

4 బైకులు స్వాధీనం.. పరారీలో మరో వ్యక్తి...

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : రెండు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో బైకులను దొంగిలిస్తున్న వ్యక్తులలో ఒకరిని అరెస్టుచేసి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నామని, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో ఆమె వివరాలను వెల్లడించారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం కొమలంచ గ్రామానికి చెందిన కురుమ రాజశేఖర్, సహచరుడు దుండగులు అశోక్‌తో కలసి గతంలో ద్విచక్ర వాహనాలను దొంగలించారని తెలిపారు. వీరిద్దరికి జైలులో పరిచయం ఏర్పడినట్లు వివరించారు. ఈ క్రమంలో గురువారం ఉదయం పట్టణంలో తెల్లవారుజామున ఒంటి గంటకు బైకులు దొంగలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు కురుమ రాజశేఖర్‌ను అరెస్టుచేశారు. అనంతరం రాజశేఖర్‌ను విచారించగా సహచరుడు దుండగుల అశోక్‌తో కలిసి గతంలో పెద్దశంకరంపేట, మెదక్ టౌన్, నిజాంసాగర్, ఎల్లారెడ్డి ప్రాంతాల్లో బైకులు దొంగలించినట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. దుండగుల అశోక్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. వీరిద్దరూ కలిసి గతంలో చాలా చోట్ల దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాల రికవరీ కేసును విజయవంతంగా ఛేదించిన ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి కానిస్టేబుళ్లు వినోద్, రామ్‌సింగ్‌ను ఈ సందర్భంగా సిఐ రేణుకరెడ్డి అభినందించారు. కురుమ రాజశేఖర్‌ను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

రేషన్‌బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీ

రామాయంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం పటాన్‌చెరు నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న బియ్యం లారీని నమ్మదగిన సమాచారంతో 44వ జాతీయ రహదారిపై తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో లారీని పట్టుకొని, నిందితులను పోలీసులకు అప్పగించి, బియ్యాన్ని, లారీని సీజ్‌చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాచేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, నిందితులపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రాంసాగర్‌లో గాంధీ విగ్రహం ధ్వంసం

- ఇద్దరు యువకుల అరెస్టు

రాయపోల్ ఫిభ్రవరి 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఇద్దరినీ అరెస్టుచేసి రిమాండ్ కు తరలించినట్లు తొగుట సీఐ లతీఫ్,రాయపోల్ ఎస్ఐ మానస తెలిపారు. రాయపోల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈ నెల మూడవ తేదీన గ్రామంలో నిర్వహించిన సర్కస్‌ను చూసిన తరువాత ఇంటికివెళ్తున్న క్రమంలో గ్రామానికి చెందిన రాగి రాము అక్కడ గాంధీ విగ్రహాన్ని చూసుకుంటూ ఈ విగ్రహం స్థానంలో వేరే విగ్రహం ఉంటే బాగుంటుందని అని సురేష్‌కు చెప్పగా రాయి తీసుకొని గాంధీ విగ్రహంపై కొట్టగా గాంధీ తల విరిగి వంగిపోయింది. గ్రామస్తులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రాయపోల్ ఎస్ఐ మానస కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా నేడు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న తొగుట సిఐ లతీఫ్

ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రియల్ ఎస్టేట్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేష్

ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ప్రభుత్వ భూములు ఆక్రమించి, వెంచర్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ సంస్థల మోసాల పట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ రియల్ ఎస్టేట్ అథారిటీ రేరా చట్టం కొనుగోలుదారులకు రక్షణ కోసం అని, దీనిని సంప్రదించిన తరువాతనే వినియోగదారులు కొనుగోలు చేయాలని అన్నారు. నగరానికి నలుమూలలా ఓఆర్ఆర్ చుట్టూ నిత్యం కొత్త కొత్త రియల్ ఎస్టేట్ సంస్థలు పుట్టుకొస్తున్నాయని, వీరిపట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం కూడా వీరి పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు సంపూర్ణ జ్యోతి, అనిత, శోభ, మహేశ్వరి, కమల, రాజ్యలక్ష్మి, మానస తదితరులు పాల్గొన్నారు.

అచ్చయ్యనగర్‌లో నాలా ఆధునీకరణ పనులు ప్రారంభం

నాలా ఆధునీకరణ పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు గౌలిపురా డివిజన్ కార్పోరేటర్ ఆలె భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం డివిజన్‌లోని అచ్చయ్యనగర్‌లో సుమారు రూ.21.75లక్షలతో చేపట్టిన నాలా ఆధునీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కోట్లాది రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, సామాజిక భవనాలు, మంచినీటి పైప్‌లైన్, నాలాలు తదితర అభివృద్ధి పనులను స్థానిక ప్రజల, అధికారుల సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. ఇక ముందు సైతం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానారు. కార్యక్రమంలో బస్తీవాసులు సి.శ్రీరాములు, ఐ.శ్రీకాంత్, నేత లు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, జి.రఘుకాంత్, కె.రాజ్ కుమార్, రమేష్ యాదవ్,సిహెచ్.రి సంగ్,హరీష్, ఎస్.రవి పాల్గొన్నారు.

అప్పులపాలు చేసిన రెండు పార్టీలకు బుద్ధిచెప్పాలి : నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

తెలంగాణను అప్పుల కూపంలోకి నెట్టిన రెండు పార్టీలకు రానున్న పురపాలిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా ఎన్నికల జోనల్ ఇంచార్జ్ డాక్టర్ దాసి నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని పలు మున్సిపాలిటీల పరిధిలో వార్డులలో పర్యటిస్తూ బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, రెండేళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలుపుతూ కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వుడ్ అభ్యర్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షు లు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ కరుణాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.

పేదలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఉపయోగం

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: పేదింటి పిల్లలు వివాహ అవసరాలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ మండలం పరిధిలోని 19 కుటుంబాలకు 1.16వేలు రుపాయలు చొప్పున చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కూతుర్లు కళ్ళలో ఆనందాన్ని నింపడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీ గణేష్ తెలిపారు. అర్హులందరికి పథకాన్ని అందించే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు.

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచాం : ఎమ్మెల్యే తలసాని

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగు పరిచామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మోండా మార్కెట్ ప్రధాన రోడ్డుపై 3.50 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. 2014 మందు నేటికి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడుతుందని తలసాని పేర్కొన్నారు. డైనేజీ వ్యవస్థను ఆధునీకరించిన నేపథ్యంలో సమస్యలు దాదాపు తీరాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దీపిక, బోయిన్‌పల్లి సర్కిల్ డిసి డాకు నాయ క్, వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్ నేతలు తలసాని శివ యాదవ్, రాములు,ఓదెల సత్యనారాయణ,ప్రమోద్, మహేందర్, మధు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నిజాంపేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : చెట్ల నరికివేత, విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బాచుపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ ఎ.శశిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ అపర్ణ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కోకాకోలా ఇండస్ట్రియల్ ఏరియా, సాయి అనురాగ్ కాలనీ, కావ్య అవెన్యూ, అపర్ణ ప్రాంతం, డాల్ఫిన్ అపార్ట్‌మెంట్లు, అలాగే 11 కేవీ ఏసీ టైర్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కెఆర్‌సిఆర్ హరిత వనం కాలనీ, కెవిఆర్ రెయిన్‌బో కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ అంతరాయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని, పనులు పూర్తయిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

విత్తనాలు కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీలోకి రావాలి

-రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:

అంతరించి పోతున్న దేశీయ,సాంప్రదాయ విత్తనాలను కాపాడుకుంటూ,వాటి నిర్వహణను కంపెనీలు, కార్పొరేట్ల గుప్పిట్ల నుంచి రైతు అజమాయిషీ లోకి తీసుకు రావాలని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పిలుపునిచ్చారు. నేడు బహుళ జాతి కంపెనీలు హైబ్రిడ్ విత్తన వ్యాపారంతో రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తున్నాయి అని సాంప్రదాయ విత్తనాలతో నే వాటికి చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాసుపల్లిలోని ఎర్త్ సెంటర్‌లో సెంటర్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ మూడు రోజుల పాటు నిర్వహిస్తోన్న తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగకు ముఖ్య అతిథి గాహేజరయ్యారు. ఈసందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలు దేశంలో వేల కోట్ల రూపాయలు సంపాదిస్తూ కూడా ఐటీ, మార్కెట్ ఫీజు మినహాయింపు పొందుతున్నాయన్నారు. ప్రభుత్వం నిషేధించిన విత్తనాలను కూడా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాయన్నారు. కలుపు మందులు చాలా విష పూరితమని, అయినా ఎరువుల దుకాణాలలో దొరకడం శోచనీయం అన్నారు. మనకు వనరులు, అవకాశం ఉన్నప్పటికీ సాంప్రదాయ విత్తనాలను పండించడం లేదన్నారు. ఇప్పటికయినా మేల్కొనకపోతే ఒకవంక వాతావరణ మార్పుల దుష్ప్రభావం, మరో వంక బహుళ జాతి కంపెనీల చేతిలో ఇబ్బందుల పాలవుతామని కోదండరెడ్డి హెచ్చరించారు. సాంప్రదాయ విత్తనాల వినియోగానికి, రైతుల హక్కులు కాపాడడానికి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్

స్టాళ్లను పరిశీలిస్తున్న రైతు కమిషనర్ చైర్మన్ కోదండరెడ్డి తదితరులు

చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం విత్తన స్టాళ్లను ఆయన ప్రారంభించి సందర్శించారు. ఈకార్యక్రమంలో సిజిఆర్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి ప్రసంగిస్తూ ఆహారం లోనే ఆరోగ్యం ఉందని, దురదృష్టవశాత్తు ఆ ఆహారం కల్తీ అయ్యిందన్నారు. రాబోయే తరాల కోసం సాంప్రదాయ విత్తనాలను రక్షిద్దామని పిలుపునిచ్చారు. ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ మానవ సమాజానికి రైతు చేస్తున్న సేవలో విత్తన పండుగ కూడా ఒకటని అన్నారు. గత ఏడాది నిర్వహించిన విత్తన పండుగ లో 50 స్టాళ్లు ఏర్పాటు చేయగా, ఈసారి 75 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆహార వ్యవస్థ లో తీవ్ర మైన మార్పులు వచ్చి ప్రపంచ వ్యాప్తంగా జన్యు సంపద ప్రమాదంలో పడిందని, వాటిని కాపాడటమే విత్తన పండుగ ప్రధాన ఉద్దేశ మని పర్యావరణ వేత్త, కార్యక్రమ కన్వీనర్ దొంతి నర్సింహారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యుడు గోపాల్ రెడ్డి, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ కన్వీనర్ జాకోబ్, జిల్లా అటవీ శాఖాధికారి రోహిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా బిఎంఎస్ మహాసభలు

చిక్కడపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) : భారతీయ మజ్దూర్ సంఘ్ 21వ జాతీయ మహాసభల ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో కార్మికులు అత్యంత కీలకమైన శక్తి గా అవతరించడం ఖాయమని అని బి ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, జిహెచ్ఎంసి బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ తెలిపారు. ఒడిశా రాష్ట్రం పురీలో ప్రారంభమైన మహాసభలో పాల్గొనేందుకు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సభలను కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశంలోని అసంఘటిత రంగ కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈశ్రమ్ పోర్టల్ ద్వారా వారిని ఒకే గొడుగు కిందికి తెస్తున్నామని కేంద్ర మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారన్నారు. కార్మికులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కనీస వేతనాల విధానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం కార్మిక శ్రేయస్సు కోసం పనిచేస్తున్న బీఎంఎస్ వంటి జాతీయ సంఘాల కృషిని కేంద్ర మంత్రి అభినందించారన్నారు. మహాసభల ద్వారా కార్మిక లోకానికి దిశానిర్దేశం చేసే పలు కీలక అంశాలపై చర్చించబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త కార్మిక కోడ్‌లపై , కార్మికులకు బి ఎం ఎస్ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కనీస ఈపీఎఫ్ పెన్షన్ రూ.1000 నుండి రూ. 7500 పెంచాలని,, అదే విధంగా ఈ ఎస్ ఐ సీలింగ్ 21000 నుండి 35000 పెంచాలని ప్రస్తావించారు.

భారతీయ మజ్దూర్ సంఘ్ 21వ జాతీయ మహాసభలలో పాల్గొన్న బి ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, జిహెచ్ఎంసి బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ

కేంద్ర బడ్జెట్‌ను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి కనీస బాధ్యత

- చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణరావు

-టిఏపిటిబిఏ అధ్యక్షుడు సిఏ చంద్రశేఖర్ వేముల

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

దేశ భవిష్యత్తు వృద్ధిపై దృష్టితోనే కేంద్ర బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారని ప్రముఖ చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణ రావు తెలిపారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ (టిఏపిటిబిఏ) "యూనియన్ బడ్జెట్ 2026 విశ్లేషణ" అంశంపై సికింద్రాబాద్‌లో స్పీకర్ మీట్ నిర్వహించింది. ఈ మీట్‌కు సీఏ పంకజ్ సంచేటి అధ్యక్షత వహించగా టిఏపిటిబిఏ కార్యదర్శి సీఏ ఆశిష్ జోషి, కోశాధికారి సీఏ సోమేశ్వర్ నేమాని, ఉపాధ్యక్షుడు సీఏ నారాయణ రావు, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు రమణ రెడ్డి, కలహస్తి శ్రీనివాస, వెంకట్‌రామ్, మాజీ అధ్యక్షులు రామ్‌దేవ్ భూటాడా, హితేష్ జైన్, రితేష్ మిట్టల్, మహేష్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మురళీ మోహన్ పాలోడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి. భానునారాయణ రావు మాట్లాడుతూ 2047 నాటికి విక్షిత్ భారత్ కోసం ఆకాంక్షను కేంద్ర బడ్జెట్ పునరుద్ఘాటిస్తుందని, కేంద్ర బడ్జెట్ లో నియమాల పాటింపుపై కఠినమైన నిఘా ఉందన్నారు. పన్ను చట్టాల సరళీకరణ మరియు స్పష్టతను కేంద్ర బడ్జెట్ 202627 నొక్కి చెప్పిందన్నారు. భారతీయ పన్ను వివాద చట్రంపై ఒత్తిడిని తగ్గించేందుకు పెరిగిన వ్యాజ్యాల పెండింగ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని, క్లెయిమ్‌లను వాదించడానికి అవసరమైన పన్ను డిపాజిట్ మొత్తాన్ని తగ్గించడం, అసెస్‌మెంట్ మరియు పెనాల్టీ ప్రొసీడింగ్‌లను ఏకీకృతం చేయడం, పన్ను చెల్లింపుదారులు తిరిగి మూల్యాంకన దశలో నవీకరించబడిన రిటర్న్‌లను దాఖలు చేయడానికి అనుమతించడం ఈ బడ్జెట్ ముఖ్యమైనవని తెలిపారు. చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్‌ను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి కనీస బాధ్యత అని, అది దేశ ఆర్థిక దిశను చూపడమే కాకుండా ప్రభుత్వ ప్రాధాన్యతలను కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. అలాగే, యూనియన్ బడ్జెట్ సరైన విధంగా అమలు చేయడంపై సామాన్య పౌరుల భవితవ్యం ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సీఏ సతీష్ సరాఫ్ జీఎస్టీ ప్రతిపాదనలపై విశదంగా వివరించారు.

యూనియన్ బడ్జెట్ 2026 విశ్లేషణ" అంశంపై మాట్లాడుతున్న ప్రముఖ చాటెర్డ్ అకౌంటెంట్ వై.వి. భానునారాయణ రావు, చిత్రంలో టిఏపిటిబిఏ అధ్యక్షుడు సిఏ చంద్రశేఖర్ వేముల

సమాజంలోని ప్రతి వ్యక్తికి విద్య ఎంతో అవసరం

-రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ

చార్మినార్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ వ్యక్తికి విద్య ఎంతో అవసరమని విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలంగాణ రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ అన్నారు.పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కాట్ అకాడమీ ర్యాంకులు సాధించిన విజేతలకు ఆయన మెమోంటోలు,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు చదువు విషయంలో పిల్లలను అన్ని విధాల ప్రోత్సహించాలని, విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు .కాట్ ఆకాడమీ చైర్మన్ డాక్టర్.మహ్మద్ అన్వర్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే దేనినైనా సులభంగా సాధించవచ్చునని తెలిపారు.సైన్సు రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించలనే ఉద్దేశ్యంతోనే కాట్ అకాడమీ పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలను అంతరిక్ష పరిశోధన సంస్థలను తిలకించటానికి తీసుకెళ్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్షదీప్ కళాశాల డైరెక్టర్ అక్రం అలీ, సఫియుల్లా విద్యాసంస్థల డైరెక్టర్ సఫియుల్లా ఎజాజ్‌తో పాటు కాట్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటి కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ,కాట్ అకాడమీ చైర్మన్ డాక్టర్.మహ్మద్ అన్వర్

దేశానికి ఉత్తమ శాస్త్రవేత్తలుగా విద్యార్థులను అందించడమే లక్ష్యం : జయ ప్రకాష్

అత్తాపూర్ ఫిబ్రవరి6, ప్రభాతవార్త : విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి ని వెలికి తీసి భావి భారత శాస్త్రవేత్తలను అందించాలనేదే తమ లక్ష్యమని కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సంకూరి జయ ప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల కాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞాన సామర్థ్య పరీక్ష ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యా ర్థులను ఆయన అభినందించారు. కాట్ నిర్వహించిన పరీక్షలలో ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కి చెందిన విద్యార్థి పి.వికాస్ రెడ్డి 7వ ర్యాంక్ సాధించిన హాంకాగ్ స్పేస్ మూజియం ట్రిప్ కు ఎంపిక కావ డం సంతోషంగా ఉదన్నారు. అలాగే విద్యార్థులు ఇ.మనోజ్ కుమార్ , ఎం.పుష్ప, ఎస్.లస్యా జాతీయ స్థాయిలో 98వ స్థానంలో, ప్రవీణ్ కుమార్ బాలరామ్ 130వ ర్యాంక్ సాధించి కాట్ అకాడమీ బెంగుళూరులోని ఇస్రో సెంటర్ సందర్శన ట్రిప్‌కు ఎంపికయ్యార న్నారు. వి.ప్రవీణ్ 17వ, కే.శ్రీకాంత్ రెడ్డి 22వ ర్యాంక్‌లతో (కొలకత్తా), కే.ఐశ్వర్య 211వ, ర్యాంక్ రాజీవ్ యాదవ్ 235వ ర్యాంక్ సాధించి హైదరాబాద్‌లోని ట్రిప్‌కు ఎంపికైనట్లు సంకూరి జయ ప్రకాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనితా రామక్రిష్ణ, ప్రిన్సిపాల్ క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

వినతి పత్రంతో సిఐటియు నేతలు శ్రవణ్ కుమార్, కిషన్

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : సిఐటియు చాంద్రాయణగుట్ట కమిటీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్మికుల సమావేశం శుక్రవారం బాబానగర్‌లో జరిగింది. సిఐటియు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, సిఐటియు జోన్ కన్వీనర్ ఎస్.కిషన్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి జీ రాంజీ చట్టం, విత్తన బిల్లు చట్టం, ఎల్ఐసిలో 100 విదేశీ పెట్టుబడులు అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వా ల న్నారు. కార్మిక సమస్యలు పరిస్కారానికై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం చార్మినార్ జోనల్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసి కార్మికులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించిన జిహెచ్ఎంసి లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ పావని వినయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జి హెచ్ఎంసి అధికారులను,సిబ్బందిని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్లుగా ముషీరాబాద్ నియోజకవర్గం లోనే గాంధీనగర్ డివిజన్ అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలిచిందని, అందుకు జిహెచ్ఎంసితో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో తమకు సహకరించారని అన్నారు. రాబోయే రోజుల్లో తమపై మరింత బాధ్యతలు పెరుగుతాయని, అందుకు అనుగుణంగా మారిన జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని నూతన అధికారులు, సిబ్బంది తమకు సహకరించి గాంధీనగర్ డివిజన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గత 5 ఏళ్లలో అధికారులు, సిబ్బంది పై చేసిన ఒత్తిడిని అన్యథా భావించకుండా ప్రజా సేవకు సహకరించిన ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖ అధికారులకు,సిబ్బందికి కార్పొరేటర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు, సర్కిల్ 40, కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఆర్.పుష్పలత, సానిటైసేషన్ డి ఇ భార్గవ్, ఎఈ మల్లికార్జున్, ఇంజనీరింగ్ ఎఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్స్పెక్టర్లు శంకర్, మల్లేష్, యుబిడి సూపర్వైజర్ వంశి, ఎలక్ట్రికల్ ఎడిఈ శ్రీనివాస్, ఎఈలు, సంతోష్, గోపాల కృష్ణ, అనిల్ కుమార్, రాంకి ఇన్చార్జి సాయి, ఎంటమోలజీ సూపర్వైజర్ రమేష్, స్ట్రీట్ లైట్స్ సిబ్బంది బాలు నాయక్, రాజు మరియు డివిజన్ జిహెచ్ఎంసి జవాన్లు, ఏస్ఎఫ్ఎ లు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

కూకట్‌పల్లిలో ఆరు లక్షల విలువైన రాగి వైరు స్వాధీనం

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

కుకట్‌పల్లి పోలీసులు సుమారు రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ఒక ద్విచక్ర వాహనం రెండు చరవాణిలు దుండగుల నుండి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఏడు బండిళ్ల కాపర్ ఆర్మర్డ్ కేబుల్స్‌ను దొంగతనం చేసినట్లు కూకట్‌పల్లిలో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఉల్లి కునాల్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులు దొంగతనం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సందర్భంగా ఈనెల 5వ తేదీ కూకట్‌పల్లి పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించారు. వారు మకుట త్రిపుర సైట్‌లో సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేస్తున్నారని తెలిసింది. విచారణ చేయగా వారు నేరానికి పాల్పడ్డామని అంగీకరించారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన రాయదుర్గం ప్రాంతానికి చెందిన సెక్యూరిటీ లఖీంద్ర బోరువా(26) , కోకాపేట ప్రాంతానికి చెందిన సెక్యూరిటీ గార్డు అనుపమ్ గోగోయ్ (26), కోకాపేటకు చెందిన నీతు దాస్(25), కోకాపేటకు చెందిన నబజ్యోతి దాస్(27)లైన నిందితులందరూ అస్సాం రాష్ట్రం నుండి సెక్యూరిటీ విధుల నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి, నానక్‌రాంగూడ ప్రాంతంలో నివసిస్తున్నారు.

కేబుల్ వైర్లు, బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

మద్యం సేవించడం, ధూమపానం వంటి దురలవాట్లకు బానిసలై, విలాసవంతమైన అవసరాలను తీర్చుకునేందుకు దొంగతనాలకు పాల్పడ్డారు. సెక్యూరిటీ సిబ్బందిని విధుల్లోకి తీసుకునే ముందు పూర్తిస్థాయి

అభ్యర్థులకు సూచనలు చేస్తున్న అధికారులు

ఎన్నికల పోలింగ్‌పై అవగాహన సదస్సు

రామాయంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : రామాయంపేట పురపాలక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధానంపై అధికారులు శుక్రవారం అభ్యర్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో బరిలో ఉన్న 48 మంది అభ్యర్థులకు ఎంపీడీవో కాంప్లెక్స్‌లోని ఐకెపి సమావేశ మందిరంలో ఎన్నికల నిబంధనలతోపాటు అభ్యర్థులు పెట్టాల్సిన ఖర్చులు, నమూనాసంతకాలు మొదలగు పోలింగ్ విధానంపై వివరించారు. సమావేశంలో ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్, తహసీల్దార్ రజనీకుమారి, పోలీసు అధికారులు, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓగా బాధ్యతలు చేపట్టిన సుదర్శన్

నూతన ఏఈవో సుదర్శన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ ఏఈవోగా నియమితులైన ఆర్.సుదర్శన్ శుక్రవారం స్వామివారిని దర్శించుకొని ఈవో సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. 2019లో దేవాలయం నుంచి జ్ఞాన సరస్వతి దేవాలయం బాసర దేవాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ అయిన ఆయనను దేవాదాయశాఖ కమిషనర్ డిప్యూటేషన్ ఉత్తర్వులు రుద్ద చేస్తూ కొమురవెల్లికి దేవాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో చేరిన సుదర్శన్‌కు అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఈవో వెంకటేష్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, చిన్నమల్లికార్జున్, జగదీశ్వర్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ధర్మకర్త మండలి సభ్యులు సార్ల లింగం, సిబ్బంది శంకర్‌శర్మ, మధుకర్, సిద్దయ్య, నర్సింలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ నేతలను నిలదీయాలని

ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు, సతీష్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలపై మున్సిపల్ ఎన్నికలలో ఓట్లు అడిగేందుకు వచ్చే నాయకులను నిలదీయాలని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని 6, 7, 8, 18, 19 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై నాయకులను నిలదీయాలని, గారడి మాటలను నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దుబ్బతండాలో డ్రై డే

నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న సర్పంచ్ తదితరులు

అక్కన్నపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: మండల పరిధిలోని దుబ్బతండాలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని సర్పంచ్ గుగులోత్ శీలరాజులింగం ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి సతీష్ నిర్వహించారు. గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్ల వద్ద నిల్వ ఉంచిన బకెట్లు, తొట్టెలు, డ్రమ్ములు తదితర పాత్రల్లో ఉన్న నీటిని ఖాళీ చేయించి పారబోశారు. నిల్వ నీటిలో దోమల లార్వా పెరిగి డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని సర్పంచ్ గ్రామస్తులకు వివరించారు. ప్రతి వారం ఒక రోజు డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే దోమల నివారణ సాధ్యమవుతుందని, ఎవరి ఇంట్లోనైనా నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గుగులోత్ సరిత, మాలోత్ రాజేశ్వరితో పాటు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

తొగుట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించ తలపెట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణం త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి, దుబ్బాక ఆత్మకమిటీ చైర్మన్ గాంధారి నరేందర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి(అమర్), నాయకులు మద్దుల గాలిరెడ్డి, అక్కం స్వామి, గొడుగు జయలక్ష్మీ, నరసింహులు, ఉపసర్పంచ్ బోయిన కవితా బాలరాజు, ఎన్నం భూపాల్‌రెడ్డి, సిలివేరి రాంరెడ్డి, లింగాల వెంకటస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యార్థులు కృషి చేయాలి

వ్యక్తిత్వ వికాస నిపుణులు బాల్‌రెడ్డి

కొండపాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడి ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలని ప్రముఖ వ్యక్తిత్వ మానసిక వికాసనిపుణులు దొమ్మాట బాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం కొండపాకలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొండపాక టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసంపై ప్రేరణత్మక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో ప్రసంగించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక వత్తిడిని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడానికి మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. మనం తీసుకునే నిర్ణయమే మన జీవితానికి దశ దిశను చూపుతాయన్నారు. సమయం వృదా చేయకుండా విద్యార్థులు జ్ఞానం పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలని, భయమే మనిషికి మొదటి శత్రువు అన్నారు. పనులను వాయిదా వేయడమే వైఫల్యానికి తొలిమెట్టు అన్నారు. పరీక్షల భయానికి ప్రధాన కారణం ప్రణాళిక లేకపోవడం

మోటివేషన్ క్లాస్‌కు హాజరైన పదవ తరగతి విద్యార్థులు

పనులను వాయిదా వేయడమేనని స్పష్టం చేశారు. చిన్న చిన్న మార్పులతోని పెద్ద పెద్ద విజయాలను సాధించవచ్చునని ఉదాహరణలతో వివరించారు. సోషల్‌మీడియా సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలని, వాటిని మితిమిరి వాడడంవల్ల జీవితం చిందర వందర అవుతుందని హెచ్చరించారు. గురువుల మార్గదర్శనంలో వారు చూపినబాటలో నడుస్తు క్రమ శిక్షణతో చదువుకొవాలని సూచించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 500 మంది విద్యార్థులు, టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని విద్యార్థుల్లో మానోధైర్యాన్ని పెంచె విధంగా ఇలాంటి ప్రేరణత్మక క్లాస్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ రమేష్, ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి, కొండ పాక టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకీ రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్రం, కోశాధికారి రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు

కాంగ్రెస్‌కి భారీ షాక్.. బిఆర్ఎస్‌లో చేరికలు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికలవేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానంద్, యాదగిరి యాదవ్, వెంకట్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్ లతోపాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి

చేర్యాల, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కార్మిక వర్గం ఐక్యంగా కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి ఉరితాళ్ల లాంటి లేబర్ కోడ్స్‌ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారం చేర్యాల మండలంలోని రైస్‌మిల్లు అధ్యక్షులు, బీడీ కంపెనీ మేనేజర్లకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభతోకలిసి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. వాటితో కార్మిక వర్గానికి తీవ్ర నష్టమని వాటిని రద్దు చేయాలని అందులో భాగంగానే ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జాతీయ కార్మిక, ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. చేర్యాల ప్రాంతంలోనూ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రాళ్ల బండి నాగరాజు, రాళ్ల బండి భాస్కర్, నూర్‌బి స్వామి, భాస్కర్, తుప్పతి, రాజు, కనకవ్వ, మైసయ్య, బీడీ ప్యాకర్స్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు పురాతన దేవాలయాల జీర్ణోద్ధారణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తూ, ప్రతి ఒక్కరిలో దైవభక్తి పెంపొందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీలోగల శ్రీమహాదేవ గణపతి పంచయతన రాజ రాజేశ్వరిదేవి, నవగ్రహ సమేత శ్రీఅభయ ఆంజనేయస్వామి దేవాలయం పదవ వార్షికోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పుర ప్రముఖులు జైపాల్, సపాన దేవ్, నర్రా బిక్షపతి, వెంకటేష్. ప్రతాప్ గౌడ్, మల్లేష్ యాదవ్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పన్యాల గ్రామంలో ఇసుక డంపులు సీజ్

ఇసుక నిలువలను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

హత్నూర, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: హత్నూర మండలం పన్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని మంజీరనది నుంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఇసుక డంపు నిలువలను సీజ్ చేసినట్లు తహసీల్దార్ ఫర్హీన్ షేక్ శుక్రవారం తెలిపారు. హత్నూర ఎస్సై శ్రీధర్‌రెడ్డి, ఆర్ఐ హరిబాబు, సిబ్బందితో కలిసి తహసీల్దార్ ఫర్హీన్‌షేక్ శుక్రవారం పన్యాల మంజీరా నదిలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను పరిశీలించారు. ఇసుక డంపులను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఎక్కడ అక్రమ ఇసుక రవాణా చేసిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు

విగ్రహాన్ని నెట్టివేయడంతో ఉద్రిక్తత

రామచంద్రాపురం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని తెల్లాపూర్ సర్కిల్‌లో శుక్రవారం జ్యోతిరావు పూలే విగ్రహాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేశారు. పది రోజుల క్రితం ఇదే సర్కిల్లో కొందరు శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ విగ్రహం పక్కనే జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. జ్యోతిరావు పూలే విగ్రహానికి పలువురు గ్రామస్తులు పూలమాలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. రెండు విగ్రహాలకు సంబంధించిన ఇరువర్గాలు మాట మాట పెరగడంతో గొడవకు దారి తీసింది. కొందరు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని తొలగించేందుకు ప్రయత్నించడంతో పెద్దఎత్తున గొడవ దారితీసింది. అక్కడున్న పోలీసులు వెంటనే ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి వేశారు. విగ్రహాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సంఘటన స్థలాన్ని సైబరాబాద్ అడిషనల్ డీసీపీ ఉదయరెడ్డి, నార్సింగ్ ఏసిపి రమణగౌడ్ చేరుకొని అందరిని అక్కడి నుంచి పంపించి వేశారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ వివరాలను హౌసింగ్ పోర్టల్‌లో పొందుపరచాలి : కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ వివరాలను హౌసింగ్ పోర్టల్‌లో పొందుపరచాలని సిద్దిపవేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం హౌసింగ్, టూ బిహెచ్‌కె హౌస్‌లను నిర్మించిన ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తి స్థాయి రికార్డులను గృహ నిర్మాణశాఖకు అందించాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలను హౌసింగ్ పోర్టల్‌లో పొందుపరచాలని సూచించారు. నిర్మాణం పూర్తిచేసిన టూ బిహెచ్‌కెలను అర్హులైన లబ్దిదారులను గుర్తించి అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయాశాఖల పీడీలు, ఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

సిసి కెమెరాలతో నేరాలు నియంత్రిచవచ్చు : సిఐ

సిసి కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ

కొండపాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని త్రి టౌన్ సిఐ లక్ష్మిబాబు అన్నారు. శుక్రవారం సిర్సనగండ్ల గ్రామంలో సిసి కెమెరాల ప్రాధాన్యతల గురించి గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో దొంగతనాలను, చైన్‌స్నాచింగ్‌లాంటి నేరాలు జరగకుండా నివారించవచ్చునని తెలిపారు. నేరాల నియంత్రణలో, ఛేదించడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామంలో పనిచేయని కెమెరాలు మరమ్మతులు చేయించడానికి దాతల సహకరం కోరారు. గ్రామాల ప్రధాన రోడ్ల వద్ద, పాఠశాలలు, బస్ స్టాప్‌ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల యాదవ్వ, ఉపసర్పంచ్ చెంది కర్ణాకర్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

కొల్గూరులో ఉచిత పశువైద్య శిబిరం

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 6(ప్రభాతవార్త): గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామంలో శుక్రవారం పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువైద్య శిబిరాన్ని డాక్టర్ నిహాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామిలు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, కృత్రిమ గర్భోత్పత్తి సూదులు, దూడలకు నట్టల నివారణ మందులను వేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నిహాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని పాడి రైతులు గోపాలమిత్ర సేవలను, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చాకలి లక్ష్మణ్, నీరుడు సత్యం, వేముల ఆంజనేయులు, గొడుగు బాలరాజు, గొడుగు అఖిల, భాగ్య రెడ్డి, అనిల్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్‌గౌడ్, గోపాలమిత్రలు రాములు, ప్రభాకర్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

కొండపాక, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

కొండపాక, కుకునూరుపల్లి మండలస్థాయి వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్‌ను చిట్టి లక్ష్మిరాంరెడ్డి స్మారకార్థం సిడిఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ట్రస్ట్ సభ్యురాలు, మాజీ సర్పంచ్ చిట్టి మాధురి శుక్రవారం తెలిపారు. రెండు మండలాల యువకులు క్రీడల్లో పాల్గొనలనే అసక్తి కలిగినవారు ఈ నెల 16 తేదిలోగా తమ పేర్లను నాల్గాం శ్రీకాంత్, చింతా శరత్ కుమార్‌లకు అందించాలని అమె సూచించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామిణ యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రికెట్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ॥ 50 వేలు, రెండవ బహుమతి 25 వేలుకాగా వాలీబాల్ క్రీడలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ॥ 25 వేలు, రెండవ బహుమతి రూ॥ 15 వేలు నగదు బహుమతులు అందించనున్నట్లు వారు ప్రకటించారు.

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవాలు

సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలతో హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. సదానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి, శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు.

మహిళలు సామూహిక కుంకుమార్చనలు, పుష్పార్చన నిర్వహించారు వెండి ఆభరణాలతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు ఈలింతల రాజు, కోశాధికారి జూలకంటి మల్లేశం, గౌరవాధ్యక్షుడు మ్యాడం రాధా కిషన్, కార్యనిర్వాహక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, మహిళా సభ్యులు తోపాజీ తేజవతి, తదితరులు పాల్గొన్నారు

హుస్నాబాద్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

హుస్నాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో హుస్నాబాద్‌లో శాంతిభద్రతలు కట్టుదిట్టం చేయాలనే ఉద్దేశంతో పోలీసులు భారీ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు చేపట్టారు. ఏసిపి సదానందం నేతృత్వంలో స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ఫ్లాగ్‌మార్చ్ సుభాష్ నగర్, గోదాంగడ్డ, రెడ్డికాలనీతోపాటు పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల గుండా సాగింది. ఈ కవాతు ద్వారా ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు అసాంఘిక శక్తులకు హెచ్చరికగా నిలిచింది. ఈ సందర్భంగా ఏసిపి సౌదారపు సదానందం మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో హుస్నాబాద్ సీఐ కోండ్ర శ్రీను, ఎస్సై పాకాల లక్ష్మారెడ్డిలు పాల్గొని ఎన్నికల వరకు పట్టణంలో గస్తీ పెంచడంతో పాటు ఎప్పటికప్పుడు నిఘా కొనసాగిస్తామని తెలిపారు.

సురభి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని మిట్టపల్లి శివారులోగల సురభి మెడికల్ కళాశాల అనుబంధ సరభి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీలో భాగంగా శుక్రవారం ఓ అరుదైనా శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తిచేశారు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి గ్రామానికి చెందిన నాగుల హారిక(37) చికిత్స నిమిత్తం సురభి ఆసుపత్రికి రాగా గుండె దడతో ఆయాసపడుతున్న ఆమెకు అత్యాధానిక చికిత్స అయినా ఈపిఎస్+ఆర్ఎఫ్ఎ(ఎలక్ట్రో ఫిజాయాలజీ స్టడీ,రెడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్) విజయవంతంగా సీనియర్ కార్డియాలోజిస్ట్ డాక్టర్ వంశీ బృందం నేతృత్వంలో ఆపరేషన్ నిర్వహించారు. గుండెవైపు నుంచి ఏడమ వైపుకు సెప్టమ్ పంచర్‌చేసి ఆరుదైనా శస్త్రచికిత్స చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ హరిందరావు ఆసుపత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దీప్తిరావు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్

చిన్నకోడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్ అన్నారు. చిన్నకోడూరుకు చెందిన రెడ్డి మహేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించి శుక్రవారం నియామకం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రెడ్డి మహేందర్‌రెడ్డిని ఘనంగా సత్కారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల కోసం సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజాపాలన సాగిస్తుందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనా రెడ్డి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, నాయిని నర్సింహ్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బంక చిరంజీవియాదవ్, కల్లూరి నర్సింలు, గుడుమెల్ల మల్లేశం, గుండు వెంకట్, కుమారస్వామి, ఒగ్గు కిషన్, కర్ణాకర్, ఏసు కనకయ్య, కొట

గాణగాపూర్‌కు భక్తుల పాదయాత్ర

గాణగాపూర్‌కు పాదయాత్రగా బయలు దేరిన భక్తులు

మనూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
మహారాష్ట్రలోని గాణగాపూర్‌కు మండల కేంద్రమైన మనూర్ నుంచి భక్తులు 3వ సారి శుక్రవారం పాదయాత్రగా బయలెక్కారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి గాణగాపూర్‌కు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులు వీడ్కోలు పలుకగా భక్తులు పాదయాత్రగా బయలుదేరారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మెదక్ జిల్లా, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
ఎన్నికలసమయంలో ఇచ్చినహామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రలింగంమాదిగ విమర్శించారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటూ హడావిడి చేసి, ఆరు గ్యారంటీలు అని చెప్పి ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసింది లేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని వారు డిమాండ్‌చేశారు. లేనియెడల ప్రజల పక్షాన ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

ఖేడ్‌లో అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

-ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయటం కాంగ్రెసుతోనే సాధ్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి సోదరుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 3వ వార్డ్ అభ్యర్థిని మఠం శైలజాఆనంద్ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లో 15వార్డ్‌లకుగాను 15వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కాంగ్రస్‌పార్టీ బలపరచిన అభ్యర్థిని చేతిగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, విద్యాసాగర్, శెట్టి శంకర్, కృష్ణమూర్తి, బాలయ్య తదితరులు వున్నారు.

మంగల్‌పేటను మరింత అభివృద్ధి చేస్తా..
-3వ వార్డు అభ్యర్థి మఠం శైలజాఆనంద్

తనను ఆశీర్వదించి మూడోవార్డు మున్సిపల్ అభ్యర్థినిగా గెలిపిస్తే ఎంపి సురేష్ షెట్కార్, శాసనసభ్యులు సంజీవరెడ్డిల ఆధ్వర్యంలో మంగల్‌పేట్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మఠం శైలజాఆనంద్ అన్నారు. మంగల్‌పేట్‌లో శుక్రవారం తన అనుచరులతో కలిసి ఇంటింటా ముమ్మర ప్రచారం చేశారు.

ఎంఐసి కాలనీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

-పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని భారతీనగర్ డివిజన్ పరిధిలోని పాత ఎంఐజి కాలనీలో 41లక్షల రూపాయలతో చేపట్టిన సేవరేజ్ లైన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, కాలనీ సంక్షేమసంఘం సభ్యులు, యువత, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సాయిజ్యోతినగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రామచంద్రాపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయిజ్యోతినగర్ కాలనీలో రోడ్డు నంబర్ 7,8లలో 50లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివకృష్ణ, మేనేజర్ లోకేష్, కాలనీ అధ్యక్షులు అశ్విన్‌గౌడ్, రాజనర్సింహా, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, మురళీధర్, కృష్ణకిశోర్, రాజు, భూపాల్‌రెడ్డి, బలరాం, చంద్రశేఖర్, శ్రీనివాస్, బేగరి పెంటయ్య, సిఎం మల్లేశ్, పెంటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

తనదైన శైలిలో ఇంటింటి ప్రచారం

ప్రచారం చేస్తున్న ముద్ద శశికళ నాగనాథ్

సదాశివపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థినిగా పోటీచేస్తున్న ముద్ద శశికళ-నాగనాథ్ తనదైన ప్రత్యేక శైలిలో ఆర్భాటాలకు దూరంగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటున్నారు. ఆమె ప్రచారానికి వార్డుప్రజలు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతూ, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు.

బగలాముఖి శక్తిపీఠంలో అమ్మవారి జన్మోత్సవ పూజలు

-హాజరైన పుష్పగిరి పీఠాధీశ్వరులు విద్యాశంకరభారతి మహాస్వామి

శివంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన శివంపేటలోని శ్రీబగలాముఖి శక్తిపీఠంలో శుక్రవారం అమ్మవారి జన్మోత్సవాలు ఉపాసకులు, శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఉత్సవాలకు పుష్పగిరి మహాసంస్థానం పీఠాధీశ్వరులు విద్యాశంకరభారతి మహాస్వామి హాజరై అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన పసుపుతో వెయ్యిమంది సువాసినులతో అమ్మవారికి మహాహరిద్రార్చన వెయ్యినామార్చనలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థలదాతలు పబ్బ రమేష్‌గుప్త, స్వరూప, పబ్బ మహేష్‌గుప్త, స్వాతి, విగ్రహదాతలు రమ, తిరుపతిరెడ్డి దంపతులు అమ్మవారికి విశేషపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

మున్సిపల్‌లో ఎన్నికల నాటకం

ఓటు కోసం మద్యం, విందు మాయ..

గుమ్మడిదల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలా కాకుండా, మద్యం-విందుల మాయాజాలంతో సాగుతున్న రాజకీయ నాటకంగా మారాయి. ఓటర్లను లోబర్చుకోవాలనే తాపత్రయంలో వివిధ పార్టీల నాయకులు మందు, విందుల్ని ఆయుధాలుగా మార్చుకుని ఒకరిపై ఒకరు ఎత్తులు వేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. రాత్రి కాగానే గల్లీ గల్లీ రాజకీయ బజార్‌లా మారి, అభివృద్ధి మాటలు మద్యం గ్లాసుల్లో కలిసిపోతున్నాయి. ఓటు అనే పవిత్ర హక్కు, కొన్ని చోట్ల మందు బాటిల్‌కు తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడుతోంది. నిన్నటి శత్రువులు నేడు మిత్రుల్లా మారి, అవసరమైతే రేపు మళ్లీ విరోధులయ్యే ఊసరవెల్లి రాజకీయాలు ఇక్కడ బహిరంగమవుతున్నాయి. ఒక పార్టీపై మరో పార్టీ ఆరోపణల బాణాలు ఎక్కుపెడుతూ, మాటల తూటాలతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం అంతటా సాగుతోంది. ప్రజా సమస్యలు పక్కనబడి, మందులు విందులే ప్రధాన ప్రచార సాధనంగా మారడం ప్రజాస్వామ్యానికి తీరని అవమానంగా మారుతోంది. అయితే గుమ్మడిదల ఓటరు నిశ్శబ్దంగా ఈ నాటకాన్ని గమనిస్తున్నాడు. మద్యం మత్తు ఒక రాత్రి అయితే, ఓటు విలువ ఐదేళ్ల భవిష్యత్తు. ఈ మభ్య పెట్టే రాజకీయ మాయకు ఓటు అనే ఒక్కదెబ్బతో తగినబుద్ధి చెప్పే సమయం దగ్గరపడుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక పార్టీ మాటలకు మరో పార్టీ మాటలు అద్దంలా మారి, విమర్శలపై విమర్శలు, ఆరోపణలపై ఆరోపణలు సాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజా సమస్యలు పక్కనపడి, వ్యక్తిగత దూషణలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.

వైభవంగా సంగమేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవం

-భగవద్గీత పారాయణంలో భక్తులు

భగవద్గీత పారాయణం చేస్తున్న భక్తులు

సదాశివపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
సదాశివపేటలోని శ్రీపార్వతీసమేతసంగమేశ్వర దేవాలయ 11వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. శివమాల ధారణచేసిన శివస్వాముల బృందం రాచన్నగురుస్వామి ఆధ్వర్యంలో సుప్రభాతవేళ ఆసంగమేశ్వరస్వామికి పంచామృతాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఉదయం 10 గంటలకు శివ స్వాములు పాటలు భజనలు పాడుతూ తరలిరాగా కాలనీలోని మహిళలంతా కలిసి కలశాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా తిరుగుతూ గాంధీచౌక్ నుండి దేవాలయానికి చేరుకున్నారు. శ్రీమతి లీలావతి మోహన్‌రావుపంతులు ఆధ్వర్యంలో మహిళలంతా కలిసి భగవద్గీత పారాయణం చేస్తుండగా, నారాయణరావుపంతులు అష్టోత్తర శతనామావళి పఠిస్తూ కలశాలలో తెచ్చిన గంగాజలాన్ని ఆ మహాదేవుడికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం సంగమేశ్వరస్వామికి ధూప,దీప,నైవేద్యములు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.

తాలుకాస్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు

క్రీడాకారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ అశోక్ దృశ్యం

కొండాపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వేసే లక్ష్యంతో తాలుకాస్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు గిర్మపూర్ సాంఘికసంక్షేమ గురుకులపాఠశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు గిర్మపూర్ గురుకుల పాఠశాల విశాలమైన క్రీడా మైదానంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి విభిన్న క్రీడా పోటీలు ఉత్సాహంగా జరగనున్నాయి. గిర్మపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడోత్సవాలను మండల విద్యాధికారి దశరథ్, తహసీల్దార్ అశోక్, మండలాధికారి సౌమ్యశ్రీలు కలిసి క్రీడాజ్యోతి వెలిగించి ఆధికారికంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈఓ దశరథ్ మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్, సంగారెడ్డి, కంది, సదాశివపేట్ మండలాలనుంచి బాలబాలికలు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. మొదటిరోజు బాలుర విభాగంలో వాలీబాల్ పోటీలతో క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్వార్టర్‌ఫైనల్స్, సెమీఫైనల్స్, ఫైనల్స్ ఉత్కంఠభరితంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, పిఈటి లాల్‌నాయక్, వివిధపాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడానిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొని క్రీడాకారులకు ఉత్సాహం నింపారు.

ఖేడ్ బరిలో అబ్బాయి... బాబాయ్

నారాయణఖేడ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికలో కౌన్సిలర్ గా గెలిచేందుకు 7వ వార్డు అభ్యర్థిగా సాగర్‌షెట్కార్, 8వ వార్డ్ అభ్యర్థిగా నగేష్‌కుమార్‌షెట్కార్ బరిలో ఉన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్‌పార్టీకి మంచిపట్టు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజల చెంతకు చేరవేస్తూ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారంలో ఎనిమిదో వార్డులో నగేష్ కుమార్‌షెట్కార్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పట్టణాన్ని మరింత సుందరీకరణ చేసే బాధ్యత నాదని చెబుతూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థిగా తన సోదరుని కుమారుడు యువనాయకుడు సాగర్‌షెట్కార్, తాను ప్రజలవెంటే ఉంటానని ప్రజలకోసం ఎల్లవేళలా కృషిచేస్తానని చెబుతూ ప్రజలలో ఓ ప్రక్క దూసుకెళ్తున్నారు. ఏది ఏమైనా నారాయణఖేడ్ ఏడు, ఎనిమిది వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులుగా అబ్బాయి, బాబాయ్ పోటీలో ఉండడం రసవత్తరంగా మారింది.

అభివృద్ధి చేస్తా ఆదరించండి

-8వ వార్డ్ అభ్యర్థి నగేష్ శెట్కార్



ప్రచారం చేస్తున్న నగేష్ శెట్కార్

నారాయణఖేడ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, తనను ఆదరించండని 8వ వార్డ్ అభ్యర్థిగా ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ 8వ వార్డు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నగేష్ శెట్కార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకున్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసంక్షేమ పథకాల గురించి వివరించారు. నగర అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకోసం కాంగ్రెస్‌పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, ప్రజలతో కలిసి ముందుకు సాగడమే తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేయి గుర్తుపై ఓటు వేసి తనను భారీ ఆధిక్యంతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కె.శ్రీనివాస్‌తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి

ప్రచారం చేస్తున్న నాయకులు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాణాపురం రాజుకు మద్దతుగా ప్రచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు 9వ వార్డు ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి పనులను వారికి వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాణాపురం రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమంలో వారితోపాటు పార్టీ కార్యకర్తలు, పార్టీ ముఖ్యనాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శ్రీకారం

పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి శ్రీకారంచుడుతున్న సర్పంచులు

చౌటకూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గంగోజిపేట, వెంకటకిష్టాపూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కుమ్మరి నవనీతఅశోక్, బోడపట్ల గణేష్‌ముదిరాజ్‌లు శుక్రవారం భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టారు. గంగోజిపేటలో ప్రాథమికపాఠశాలకు ప్రహరీగోడ, వెంకటకిష్టాపూర్‌లో గ్రామపంచాయతీ భవనం, కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీగోడ నిర్మాణాలకు శ్రీకారంచుట్టారు. ఆయాకార్యక్రమాల్లో ఆత్మకమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి మల్లారెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్, మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, బాలాగౌడ్, నాయకులు బస్వాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి పట్టణ అధ్యక్షులు

-కండువా కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే



విశ్వనాథ్‌స్వామిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

జహీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
బిజెపి జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు, న్యాయవాది విశ్వనాథ్‌స్వామి తన అనుచరులతో శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిసిబి మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 37వ వార్డు నుంచి పోటీ చేసేందుకు బిజెపి బి-ఫాం అందచేయకపోవడంతో మనస్తాపంచెంది పార్టీకి రాజీనామాచేసి బిఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోహీర్ మున్సిపల్‌లో ప్రచారం చేసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు...

కోహీర్ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ మాజీచైర్మన్ మల్కాపురం శివకుమార్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి ఎమ్మే హకీమ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కోహీర్ అభివృద్ధికి మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరాల్సిన అవసరం ఉందని, అందుకు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు సూచించారు. కార్యక్రమంలో నాయకులు కలీమ్, యువ నాయకులు మిథున్‌రాజ్, కౌన్సిలర్ అభ్యర్థులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పద్యానికి పది రూపాయలు..

-అందజేసిన రిటైర్డ్ హెచ్ఎం సాంబశివరావు

పద్యానికి పది రూపాయలు అందజేసిన సాంబశివరావు

పాపన్నపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
పద్యం చెప్పండి..రూ.10 పట్టండి అంటూ ప్రభుత్వ పాఠశాలల్లో ఓ రిటైర్డ్ హెచ్ఎం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో పద్యాల పట్ల ఆసక్తి కల్పించే ఉద్దేశ్యంతో మెదక్ మండలం మాచవరంకు చెందిన సాంబశివరావు శుక్రవారం పాపన్నపేట మండలవరిధిలోని ముద్దాపూర్‌గ్రామ ప్రాథమిక పాఠశాలలో పద్యవఠన పోటీ కార్యక్రమం కొనసాగించారు. ఒక్క పద్యానికి రూ.10 చొప్పున, విద్యార్థులు ఎన్నిపద్యాలు చదివితే అన్నివదులు నగదు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రకళ, టీచర్లు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జెమ్లా తాండలో కంటి వైద్య శిబిరం

కల్హేర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
మండల పరిధిలోని జెమ్లా తాండలో ఈ నెల 7వ తారీఖున మహాన్వి కంటి దవాఖాన ఆధ్వర్యంలో గ్రామసర్పంచి గోవింద్‌నాయక్ సహకారంతో తాండలో శుక్రవారం ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు సగంధరకే కంటి అద్దాలను పంపిణీ చేస్తారని సర్పంచి గోవింద్‌నాయక్ పేర్కొన్నారు. వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి సూచించారు.

కళ్యాణోత్సవానికి రాజ్‌కుమార్ లక్ష విరాళం

రామచంద్రాపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
శ్రీభ్రమరాంబికామల్లికార్జునస్వామి కళ్యాణమహోత్సవానికి వెలిమెలకు చెందిన ఆర్‌కె ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్‌కుమార్ 1లక్ష రూపాయల విరాళాన్ని శుక్రవారం అందచేశారు. కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కుర్మసంఘం అధ్యక్షులు పిందం రాజు ఆహ్వానపత్రికను అందచేసి ఆహ్వానించారు.

గుమ్మడిదలలో కాంగ్రెస్ ప్రచారానికి ఊపిరి

-చేతి గుర్తుకు ఓటేయాలని మాజీ సర్పంచి నరేందర్‌రెడ్డి పిలుపు

ప్రచారం నిర్వహిస్తున్న మూడు చింతల నరేందర్ రెడ్డి దృశ్యం

గుమ్మడిదల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి జోష్ నింపుతూ మాజీ సర్పంచి మూడు చింతల నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్‌గౌడ్, నీలం మధు ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ, గల్లీగల్లీకి వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ, చేతి గుర్తుకు ఓటేయాలని హృదయపూర్వకంగా అభ్యర్థించారు. నరేందర్‌రెడ్డి వెంట స్థానిక కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా, ప్రజల ఆశీర్వాదంతో చేతి గుర్తుకు భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని వారు ధీమా వ్యక్తంచేశారు.

శివంపేట పాలిటెక్నిక్‌లో సృజనా టెక్‌ఫెస్ట్

టెక్‌ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చౌటకూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
మండల పరిధిలోని శివంపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా సృజనా టెక్‌ఫెస్ట్‌ను శుక్రవారం నిర్వహించారు. టెక్‌ఫెస్ట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్, గజ్వేల్, చేగుంట, గోమారం, శివంపేట పాలిటెక్నిక్ విద్యార్థుల మధ్య మెకానికల్ విభాగానికి సంబంధించి సృజనా టెక్‌ఫెస్ట్ నిర్వహించారు. 5పట్టణాల్లోని పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రాజెక్టులతో హాజరవగా ప్రథమ బహుమతిని శివంపేట కళాశాలకు చెందిన విద్యార్థులు కైవసంచేసుకోగా చేగుంట కళాశాల విద్యార్థులు ద్వితీయస్థానాలను కైవసంచేసుకున్నారు. పోటీలకు సుల్తాన్‌పూర్ జెంట్స్యీయు మెకానికల్ హెచ్‌వోడి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శైలజ, పటాన్‌చెరులోని ప్రొడక్షన్ ప్లానింగ్ కంట్రోలర్ ఇపిఓజి ఇండస్ట్రీస్ పి. సునీల్‌కుమార్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సృజనా ఫెస్ట్‌లో ప్రతిభచాటి ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ బి.వెంకటరమణ, హెచ్ఓడిలు టి.కృష్ణవేణి, నిహారిక, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎంను గెలిపించండి

సదాశివపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
సదాశివపేటపట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలను ఓడించాలని ప్రజల తరపున నిరంతరం పోరాడే నీతినిజాయితీతో పనిచేసే సిపిఎం మున్సిపల్ ఎన్నికల్లో 21వ వార్డు అభ్యర్థి అయిన ఎండి ఖయ్యూం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఫయాజ్‌నగర్ బస్తీలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థి అయిన ఎండి ఖయ్యూం, సిపిఎం పార్టీ నాయకులు భూషణం, ఏషబు, అనిల్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్, రజాక్, రవి, హోలీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ హక్కులను తొలగిస్తున్న కేంద్రం

మునిపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
కేంద్రప్రభుత్వం రైతు, కూలీల హక్కులను తొలగించి, అంబానీ, ఆదానీలకు ఊడిగంచేసే పద్ధతులు మానుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి నర్సిములు డిమాండ్‌చేశారు. మునిపల్లి మండలం గోప్లారం, గొర్రెగట్టు గ్రామాలలో ఉపాధిహామి కూలీలతో ఆయన మాట్లాడుతూ, బడ్జెట్‌ను సవరించి 3లక్షలకోట్లు కేటాయించాలని డిమాండ్‌చేశారు. ధరలను పెంచుతూ ప్రజలందరిపై భారాలు మోపుతున్న ప్రభుత్వాలకు బుద్ధిచెప్పాలన్నారు. సమస్త ప్రజానీకం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం మండ